www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545


సంపుటి - 2 సంచిక -334 గురువారం 20 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

## ప్రకృతి వైపరీత్యాలకు కేంద్రం ఫండ్

**ఏపీకి రూ. 608.8 కోట్లు**
**తెలంగాణకు రూ. 231.75 కోట్లు**
**2024లో ప్రకృతి వైపరీత్యాలకు ప్రభావితమైన 5 రాష్ట్రాలకు రూ. 1554.99 కోట్లు**
**అమిత్ షా నేతృత్వంలో భేటీ అయిన ఉన్నత స్థాయి కమిటీ**
**నిధుల మంజూరుకు ఆమోదం**



ఫిబ్రవరి19(ప్రజావినికిడి:
రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుభవార్త తెలిపారు. 2024లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, తుపాను వంటి ప్రకృతి వైపరీత్యాలకు ప్రభావితమైన ఐదు రాష్ట్రాలకు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎన్‌డీఆర్ఎఫ్) కింద రూ. 1554.99 కోట్ల అదనపు సహాయం అందించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మిగతాది 2లో...





## వందశాతం మళ్లీ మనదే అధికారం

**బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్**

**అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం**
**కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ**

హైదరాబాద్,ప్రజావినికిడి: తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. మిగతా2లో...

## ఢిల్లీ సిఎంగా రేఖాగుప్తా

**ఆమోదించిన బిజెపి శాసనసభా పక్షం**
**ప్రధానిఅధ్యక్షతన బిజెపి భేటీలో నిర్ణయం**
**నేడు రామ్‌లీలా మైదానంలో సిఎంగా రేఖా గుప్తా ప్రమాణం**
**ప్రమాణ కార్యక్రమానికి హాజరవుతున్న ఎన్‌డిఎ పక్ష నేతలు**




## ఛత్రపతి శివాజీకి సిఎం రేవంత్ ఘనంగా నివాళి



హైదరాబాద్,ఫిబ్రవరి19ప్రజావినికిడి:
ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం, పరిపాలనా నైపుణ్యం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శకంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో ప్రతి నాయకుడు పని చేయాలని నేతలు సంకల్పం వ్యక్తం చేశారు. ఇక దేశవ్యాప్తంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఆరాధ్య దైవంగా కొలిచే మహారాష్ట్ర ప్రజలు వాడవాడన సంబరాలు జరుపుకున్నారు.

## ఎల్ఆర్ఎస్‌కు రాయితీ

**నాలుగు సంవత్సరాల నుండిరిజిస్ట్రేషన్ కాని ప్లాట్లకొనుగోలుదారులకు శుభవార్త**
**మార్చి 31వరకు 25శాతం రాయితీతోక్రమబద్ధీకరణ**
**నిషేధిత భూములవిషయంలో జాగ్రత్తగా ఉండాలి : డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**

సుదీర్ఘకాలం గా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ (లే అవుట్ క్ర మబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం అమలు ప్రగతిపై బుధవారం డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పొంగులే టి శ్రీనివాస్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.




## తెలంగాణ కృష్ణా జలాలపై తుదివాదనలు ప్రారంభం

**ఆంధ్రప్రదేశ్ నిర్వాకాన్ని బ్రిజేష్‌ట్రైబునల్ దృష్టికి తీసుకెళ్లిన తెలంగాణసీనియర్ అడ్వకేట్ సీఎస్ వైద్యనాథన్**
**21వరకుకొనసాగనున్న వాదనలు**



హైదరాబాద్ ఫిబ్రవరి19ప్రజావినికిడి: ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న కృష్ణా నదీ నీటి వివాదాలపై బుధవారం న్యూఢిల్లీలో తుది వాదనలు ప్రారంభమయ్యాయి. వరుసగా మూడు రోజుల పాటు కొ నసాగనున్నాయి. కృష్ణా వాటర్ డిస్పూట్ ట్రైబ్యునల్ చై ర్మన్ జస్టిస్ బ్రిజేష్ కుమార్, సభ్యులు జస్టి స్ రాంమోహన్ రెడ్డి, జస్టిస్ ఎస్.తలపాత్ర ఎదుట తెలంగాణ తన వాదనలు ప్రారంభించింది. తెలంగాణ సీనియర్ న్యాయవా ది సీఎస్ వైద్యనాథన్ వాదనలు ప్రారంభి స్తూ కృష్ణా బేసిన్ దాని ఉపవాగుల గురించి వివరిస్తూ 1956లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ, రాష్ట్ర సరిహద్దుల్లో వచ్చిన మార్పుల ను మ్యాప్‌ల ద్వారా ఆయన వివరిస్తూ 19 56 తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న పరిపాలనాపరమైన నిర్ణయాలను వివరిస్తూ నీరు, ఉ పాధి, ఆర్థిక అంశాలలో నాటి పాలకులు ఆంధ్ర ప్రాంతానికి అనుకూలంగా వ్యవహరించారని స మగ్రంగా వెల్లడించారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులకు కేటాయించిన నీటి వినియోగం చాలా తక్కువగా ఉందన్నారు.అంతర్-రాష్ట్ర నదీ జ లాల సమానమైన వాటా, సహేతుకమైన వినియోగానికి సంబంధించిన జాతీయ, అంతర్జాతీ య సూత్రాలను తెలంగాణసీనియర్ అడ్వకేట్ సీఎస్ వైద్యనాథన్ వివరించారు. గోదావరి జలాలను తరలించుకునిపోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రణాళికను ఆయన ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువచ్చారు.ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నటువంటి వాస్తవ సాగు విస్తీర్ణాన్ని తగ్గించడం ఉద్దేశం కాదని, అయితే బేసిన్‌లోని ప్రాంతాలు కనీసం ఒక్క పంటకైనా నీటి కోసం తహతహలాడుతున్నప్పుడు బయటి బేసిన్ ప్రాంతాలకు నీటిని వినియోగించుకునే విలాసాన్ని అనుమతించరాదని ఆయన సమర్పించారు.

## సిఇసిగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి19ప్రజావినికిడి:
భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఈసి)గా జ్ఞానేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మార్చి 2024 నుండి ఎన్నికల కమిషనర్‌గా ఉన్న ఆయన సోమవారం నాడు సిఈసిగా పదోన్నతి పొందారు. మంగళవారం పదవీ విరమణ చేసిన రాజీవ్ కుమార్ స్థానంలో జ్ఞానేష్ కుమార్ పోల్ ప్యానెల్ అధిపతిగా నియమితులయ్యారు. అయితే ఆయన నియామకాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అర్ధరాత్రి సమయంలో సీఈసీ పేరు ప్రకటించడమేంటి? అని నిలదీసింది. ఇక ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. బుధవారం విచారణకు రానున్నాయి.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు భారీ ఊరట



# ఢిల్లీ సీఎంగా రేఖాగుప్తా ఎంపిక

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19ప్రజావినికిడి:
ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ముందునుంచీ ఆమె పేరుపైనే ప్రధాని మోడీ,అమిత్ షాలు మొగ్గు చూపారు. విద్యార్థి దశ నుంచి బిజెపి రాజకీయాలతో పెనవేసుకున్న రేఖాగుప్తాను బిజెపి అధిష్టానం గుర్తించి సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఢిల్లీ ఎన్నికలు 5న జరగగా ఫిబ్రవరి8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది.ఈ క్రమంలో బుధవారం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. రేఖాను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలై 12 రోజులు పూర్తయినా.. సీఎం ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ శాసనసభపక్ష సమావేశం జరగడానికి ముందువరకు కూడా పది పేర్లు వినిపించాయి. ముందుగానే బీజేపీ అధిష్టానం ఢిల్లీ సీఎం ఎవరనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ ఆ పేరు బయటకు రాకుండా చివరవరకు గోప్యత పాటించింది. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు ఎమ్మెల్యేల సమావేశంలో అధిష్టానం నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ హైకమాండ్ నిర్ణయానికి ఎమ్మెల్యేలంతా ఓకే చెప్పడంతో ఎలాంటి వివాదం లేకుండా ఢిల్లీ సీఎం ఎంపిక జరిగిపోయింది. ముఖ్యంగా రేఖా గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్, పవన్ శర్మ, ఆశిష్ సూద్, శిఖా రాయ్, పర్వేష్ సాహిబ్ సింగ్, రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్, కైలాష్ గంగ్వాల్, అనిల్ గోయల్, రాజ్ కుమార్ భాటియా పేర్లు వినిపించాయి. అనూహ్యంగా రేఖ గుప్తాను బీజేపీ ఢిల్లీ సీఎంగా ఎంపిక చేసింది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ సీఎంల ఎంపికలో అనూహ్యంగా కొత్తపేర్లను తెరపైకి తీసుకువచ్చింది. సామాజిక సమీకరణలతో పాటు తాజా రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని బీజేపీ ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఇదే సూత్రాన్ని ఢిల్లీ సిఎం ఎంపికలోనూ బిజెపి పాటించింది.

# వందశాతం మళ్లీ మనదే అధికారం

(మొదటి పేజి తరువాయి)
పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు.భారాస మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు భారాసకు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి.'ఏడాది పొడవునా భారాస రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో భారాస ప్రతినిధుల సభ. రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం అని అన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి. పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలి' అని కేసీఆర్ సూచించారు. అంతకు ముందు ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రం నుంచి కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు హాజరయ్యారు.

# మేడిగడ్డపై ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త హత్య



భూపాలపల్లి ఫిబ్రవరి19ప్రజావినికిడి:
జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీ వద్ద గల టిబిజికెఎస్ ఆఫీసు ఎదురు గ ల్లీలో 15వ వార్డు మాజీ కౌన్సిలర్ సర ళ భర్త నాగవెల్లి రాజలింగమూర్తి (40) దారుణ హత్యకు గురయ్యాడు. బుధవా రం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వె ళ్తుండగా గుర్తుతెలియని దుండగులు క త్తులతో దాడి చేసి అతి కిరాతకంగా హ తమార్చారు. చికిత్స నిమిత్తం అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా చనిపోయాడు. జిల్లా పోలీసు ఉన్నతాధికారు లు ఆసుపత్రిలో రాజలింగమూర్తి మృతదేహాన్ని పరిశీలించారు. కాగా, గుర్తుతెలియని దుండగులు రాజలింగమూర్తిని హత్య చేశారని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సిఐ నరేశ్ తెలిపారు. మృతునికి భార్య సరళ, కుమార్తె, కుమారుడు ఉన్నారు. రాజలింగమూర్తి హత్య ఘటన భూపాలపల్లిలో సంచలనంగా మారింది. మృతుడు సామాజిక కార్యకర్తగా పనిచేసేవాడు. పలుచోట్ల సమాచార హక్కు చట్టం కింద సమాచారం సేకరించేవాడు.ఇదిలావుండగా, కాళేశ్వరం ప్రాజెక్టు కుంగుబాటుపై మాజీ సిఎం కెసిఆర్, పలువురు మాజీ మంత్రులతో పాటు సదరు గుత్తేదారు కంపెనీలపై ఫిర్యాదు చేసిన రాజలింగమూర్తి హత్య పట్ల పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.
మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై రాజలింగమూర్తి వేసిన నేపథ్యంలో మేడిగడ్డ కుంగుబాటు అంశంపై వివరణ ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రులు హరీశఃరావు, అప్పటి నీటి పారుదల శాఖ కార్యదర్శి రజత్ కుమార్, అప్పటి సిఎంఓ కార్యదర్శి స్మిత సబర్వాల్, ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు హరిరామ్, శ్రీధర్, మేఘా నిర్మాణ సంస్థ అధినేత మేఘా కృష్ణారెడ్డి, ఎల్ అండ్ టి సంస్థలకు భూపాలపల్లి జిల్లా కోర్టు నోటీసులు జారీ చేసింది. మేడిగడ్డ కుంగుబాటుకు కెసిఆర్ సహా పైన పేర్కొన్న వారే కారణమని పేర్కొంటూ నాగవెల్లి రాజలింగమూర్తి గత ఏడాది సెప్టెంబర్ 5న భూపాలపల్లి మొదట మేజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేశాడు. ఇదే సమయంలో మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై భూపాలపల్లి జిల్లా కోర్టులో ఉన్న కేసును కొట్టేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో కొట్టేయాలని గత ఏడాది డిసెంబర్ 23న క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే అది తమ పరిధి లేదని పేర్కొంటూ భూపాలపల్లి మేజిస్ట్రేట్ కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టేసింది.

# ఎల్‌ఆర్‌ఎస్‌కు రాయితీ



హైదరాబాద్ ఫిబ్రవరి19ప్రజావినికిడి:
సుదీర్ఘకాలం గా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ (లే అవుట్ క్ర మబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం అమలు ప్రగతిపై బుధవారం డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పొంగులే టి శ్రీనివాస్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్ పథకం అమలులో వేగం పెంచే కార్యక్రమంలో భాగంగా 25 శాతం రా యితీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న ది. ప్లాట్ కొనుగోలుదారులకు ఈ రాయితీని మార్చి 31 వరకు వెసులుబాటు కల్పించింది. దీంతో పాటు వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చే సి రిజిస్టర్ చేసుకోని వారికి, లే అవుట్లో పెద్ద సం ఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల రెగ్యులరైజేషన్‌కు పలు వెసులుబాట్లు కల్పిస్తూ మంత్రు లు నిర్ణయం తీసుకున్నారు. ఒక లేఅవుట్లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయి ఉండి మిగిలిపోయి న 90 శాతం ప్లాట్ లకు ఎల్ఆర్ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్‌కు అవకాశం కల్పించారు. వీరు కూడా మార్చి 31 వరకు 25 శాతం రాయితీ పొందే అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ప్లాట్లు కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా 31 లోగా ఎల్ఆర్ఎస్ చేసుకుంటే 25 శాతం రాయితీ కల్పిస్తూ మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. పేద ప్రజలు, గత నాలుగు సంవత్సరాల నుంచి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం గురించి ఎదురు చూస్తున్నారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రులు విజ్ఞప్తి చేశారు. ఈ పథకాన్ని రోజువారీగా సమీక్షించి నిర్ణయించారు. ఎల్ఆర్ఎస్ అమలులో భాగంగా పలు వెసలుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని, వీటి విషయంలో కఠినంగా వ్యవహరించాలని మంత్రులు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.
ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దనే చెల్లింపులు చేసి ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పురపాలక పట్టణ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలకు కేంద్రం ఫండ్

(మొదటి పేజి తరువాయి)
ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలో భేటీ అయిన ఉన్నత స్థాయి కమిటీ ఈ నిధుల మంజూరును ఆమోదించింది. ఇక మొత్తం రూ. 1554.99 కోట్లలో ఏపీకి రూ. 608.8 కోట్లు, తెలంగాణకు రూ. 231.75 కోట్లు, త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ. 255.24 కోట్లు, నాగాలాండ్ కు రూ. 170.99 కోట్లు ఇవ్వాలని ఉన్నత స్థాయి కమిటీ నిర్ణయించింది.

# 24న పిఎం కిసాన్ నిధులు విడుదల

న్యూఢిల్లీఫిబ్రవరి19ప్రజావినికిడి:దేశవ్యాప్తంగా ఉండే రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. అన్నదాతల పెట్టుబడుల సహాయార్థం ఇచ్చే పిఎం కిసాన్ పథకం 19వ విడత విడుదల తేదీని కేంద్రం ప్రకటించింది. బిహార్‌లోని భాగల్పూర్‌లో ఈ నిధులను ప్రధాని నరేంద్రమోదీ 24న విడుదల చేస్తారు. తద్వారా ఇందులో నమోదు చేసుకున్న ప్రతి రైతు ఖాతాలో రూ.2వేలు జమా కానున్నాయి.ఈ పథకం దార్వా 9.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని అధికారులు తెలిపారు. ఈ నిధులను అందుకోవాలంటే.. ఇ-కెవైసి పూర్తి చేసి.. ఎన్‌పిసిఐ, ఆధార్‌తో అనుసంధానించిన బ్యాంకు ఖాతా ఉండటం తప్పనిసరి. పిఎం కిసాన్ వెబ్‌సైట్‌లో తమ స్టేటస్ కానీ, రైతుల పేరు ఉందో లేదో తెలుసుకోవచ్చని అన్నారు. అంతేకాక.. పిఎం కిసాన్ యాప్ కూడా అందులో ఉందని పేర్కొన్నారు..

# హైదరాబాద్ టు విజయవాడ వెళ్లే వారికి 10శాతం రాయితీ

హైదరాబాదఫిబ్రవరి19ప్రజావినికిడి: ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి ఈ గుడ్‌న్యూస్ అందించింది. హైదరాబాద్-విజయవాడ మార్గంలో ప్రత్యేక రాయితీలను ప్రకటిస్తున్నట్లు తెలంగాణ ఆర్టీసీ వెల్లడించింది. లహరి- నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో 10 శాతం రాయితీ, అదే రాజధాని ఏసీ బస్సుల్లో 8 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు టీజీఆర్టీసీ తెలిపింది. ఈ మేరకు బుధవారం ఆర్టీసీ యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ రాయితీతో కల్పించే డిస్కౌంట్ సదుపాయాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని సూచించింది. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించాలని సూచించింది. ఈ విషయాన్ని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వెల్లడించారు. విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి టికెట్లపై ఆర్టీసీ డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు.

# ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై హైకోర్టు ఆగ్రహం

## పరిమితికి మించి టిక్కెట్లు ఎందుకు అమ్మారని ప్రశ్న

## వివరణ ఇవ్వాలని కేంద్రానికి, రైల్వేశాఖకు ఆదేశం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19ప్రజావినికిడి:ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందిపరిమితికి మించి టిక్కెట్లు ఎందుకు అమ్మారని ప్రశ్నించింది. ఇందుకు వివరణ ఇవ్వాలని కేంద్రానికి, రైల్వేశాఖకు ఆదేశం ఇచ్చింది. ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో గతవారం తొక్కిసలాట జరిగి 18 మంది మృతి చెందిన ఘటనపై కేంద్రం, భారత రైల్వేలపై ఢిల్లీ హైకోర్టు బుధవారంనాడు తీవ్ర స్థాయిలో స్పందించింది. పరిమితికి మించి ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారని చీఫ్ జస్టిస్ డీకే ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్ గేదెలతో కూడిన ధర్మాననం ప్రశ్నించింది. దీనిపై సమాధానం ఇవ్వాల్సిందిగా కేంద్రంతో పాటు, రైల్వేశాఖను ఆదేశించింది. రైలు బోగీల్లో సంఖ్యను పరిమితం చేయడం, దానిని ఉల్లంఘించిన వారికి 6 నెలల జైలు విధించే రైల్వే యాక్ట్‌లోని సెక్షన్‌ను అమలు చేసేలా చూడాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై కోర్టు విచారణ జరిపింది. 'ప్రయాణికుల సంఖ్యను పరిమితం చేసేలా ఉన్న నిబంధనలు అమలు చేయడం, జరిమానాలు విధించడంపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఇంత చిన్న విషయాన్ని మీరు తూ.చ. తప్పకుండా అమలు చేసి ఉంటే పరిస్థితి ఇంతవరకూ వచ్చేది కాదు. రద్దీ సమయాల్లో కనీసం సంఖ్యకు తగ్గట్టుగా సీటింగ్ కెపాసిటీ పెంచి ఉండాలి. దాన్ని కూడా నిర్లక్ష్యం చేసినట్టు కనిపిస్తోంది. బెర్త్‌ల సంఖ్య కంటే ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారు?' అని ధర్మాసనం ఈ సందర్భంగా ప్రశ్నించింది. ల్గ÷కోర్టు తీవ్ర స్థాయిలో నిలదీయడంలో రైల్వేల తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ, కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటామని, పరిస్థితికి సంబంధించిన అన్ని అంశాలను రైల్వే బోర్డు పరిశీలిస్తుందని తెలిపారు. దీంతో తదుపరి విచారణను మార్చి 26వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు భారీ ఊరట

ఫిబ్రవరి19ప్రజావినికిడి:
ఫోన్ టాపింగ్ కేసు లో మాజీ మంత్రి హరీష్ రావు భారీ ఊరట లభించింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఆయనపై నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలంటూ మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టిన హైకోర్టు హరీష్ రావును ఈ కేసులో అరెస్ట్ చేయవద్దని మధ్యంతర ఉత్తర్వుల ను జారీ చేసింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు హరీష్ రావును అరెస్ట్ చేయవద్దని పంజాగుట్ట పోలీసులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అనంతరం విచారణను మార్చి 3కు వాయిదా వేస్తున్నట్లు హైకో ర్టు వెల్లడించింది. కాగా గతంలో హైదరాబాద్ పంజాగుట్ట పోలీసుస్టేషన్‌లో కాంగ్రెస్ నేత జి.చక్రధర్‌గౌడ్ హరీష్ రావుపై ఫిర్యాదు చేశారు. హరీష్ రావు తన ఫోన్‌ను ట్యాప్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఫోన్‌తో పాటు తన కుటుంబ సభ్యుల ఫోన్ నంబర్లను ఇంటెలి జెన్స్ విభాగం సహకారంతో ట్యాప్ చేశారని, దీని వెనుక బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్న హరీష్‌రావు హస్తం ఉందని చక్రధర్ గౌడ్ ఫిర్యాదు చేశా రు. చక్రధర్ గౌడ్ ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన కేసులో ఎ1గా హరీష్ రావు, ఎ2గా టాస్క్ ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావును పేర్కొ న్నారు.

# సైబర్ నేరాల నుంచి ప్రజలను కాపాడడమే లక్ష్యం

## సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపులో డిజిపి జితేందర్

హైదరాబాద్,ఫిబ్రవరి19ప్రజావినికిడి:సైబర్ మోసాల నుంచి ప్రజలను కాపాడడం తమ బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ అన్నారు. ప్రతిష్టాత్మక సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సైబర్ నేరాలు పెరిగిపోయాయని.. సైబర్ నేరగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇటీవలే రాష్ట్రంలో దేశంలో వేల సంఖ్యలో కేసులు నమోదు అవుతున్నాయని తెలిపారు. చాలామంది అమాయకులు మోస పోతున్నారన్నారు. సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ కి 14 రాష్ట్రాల నుంచి స్టూడెంట్స్, నిపుణులు రావడం సంతోషంగా ఉందని డీజీపీ జితేందర్ తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ బాధ్యతాయుతంగా కలిసి కట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడపాలంటే సైబర్ నేరాల అరికట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. డిజిటల్ భద్రత, భవిష్యత్తుపై సైబర్ సెక్యూరిటీ షెల్డ్ మరిన్ని కార్యక్రమాలు తీసుకురావాలని.. ప్రైవేట్ బ్యాంక్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కమ్యూనికేషన్ ఏజెన్సీస్ టెలికం సిస్టం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటీపీ, ఇన్వెస్ట్మెంట్, బ్యాంక్ అకౌట్స్ హ్యాకింగ్, ఆ÷-లనైన్ ట్రజెక్షన్స్ ఫ్రెండ్స్, పేరుతో చాలా మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సైబర్ నేరాల గురించి ప్రజల్లో మరింత చైతన్యం నింపాలని సూచించారు.

# విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..

### ముఖ్య అతిథులుగా కొత్తకోట శివానంద స్వామి..




ప్రజావినికిడి,(షాద్ నగర్): శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ జన్మోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధి ఉన్న చిన్నారుల కొరకు రక్తదాన శిబిరం..బుధవారం రోజు షాద్ నగర్ లో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ని పురస్కరించుకుని బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ బుగ్గారెడ్డి గార్డెన్స్ లో తలసేమియా వ్యాధి ఉన్న చిన్నారుల కొరకు బజరంగ్ దళ్ వారు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర బి.జే.పి కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ,విశ్వహిందూ పరిషత్ విభాగ్ సహాకార్యదర్శి మటం రాచయ్య ,బజరంగ్ దళ్ జిల్లా సురక్ష ప్రముఖ్ ప్యాట వంశీ ,చెట్ల వెంకటేష్ బీజేపీ వంశీ మంగ విజయ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నగర సహ సంయోజక్ రోళ్ల గిరి వినయ్ ఆధ్వర్యం లో జరిగింది.విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కార్యకర్తలు కురవగడ్డ భాను,హృషీకేశ్,శ్రీ కృష్ణ,సందీప్, జస్వంత్, గౌతమ్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# 3వ రోజు స్కూలు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న...

### డాక్టర్ వి విజయలక్ష్మి డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ఓ

### డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి సూపరిండెంట్..



ప్రజావినికిడి,(షాద్ నగర్): తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారము షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 3వ రోజు కంటి చూపు లోపాలు ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్యులతో ప్రత్యేకమైన పరీక్షలు నిర్వహించి, విద్యార్థుల వారి కంటి చూపు లోపాలకు అనుగుణంగా,కంటి అద్దాలను గుర్తించి, తెలంగాణ ప్రభుత్వము నుండి విద్యార్థులందరికీ ఉచిత అద్దాలను అందజేయబడుతుంది అనిడాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు.ఆర్ బి ఎస్ కే టీములు వారు, అమంగల్ నుండి, మహేశ్వరం నుండి, శంషాబాద్ నుండి మరియు షాద్నగర్ డివిజన్ నుండి, ఆర్ బి ఎస్ కే పీములవారు, వారి వెహికల్ ద్వారా విద్యార్థులను షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,పరీక్షలు నిర్వహించి తదుపరి వారి యొక్క గ్రామాలకు ఆర్ బి ఎస్ కే వెహికల్ ద్వారా పంపించడం జరిగిందని డాక్టర్ విజయలక్ష్మి గారు తెలియజేసారు. మొదటిరోజు 278 మందిమంది విద్యార్థులకు,రెండవ రోజు 350 మంది విద్యార్థులకు, ఈరోజు అనగా మూడవరోజు 370 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ పుష్పలత ఆప్తాలిమిక్, డాక్టర్ సౌజన్య ఆప్తాలిమిక్, డాక్టర్ పద్మలత, పి ఎం ఓ ఓ చంద్రశేఖర్, రమేష్, నరేందర్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, ఆర్.బి.ఎస్.కె వైద్యాధికారులు డాక్టర్ విజయలక్ష్మి,డాక్టర్ రాగిణి, డాక్టర్ కార్తిక్, డాక్టర్ సంధ్య ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు విద్యార్థులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో ఎమ్మెల్యే అకస్మిక తనిఖీలు..!

### విద్యార్థుల ఇబ్బందులను నేరుగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్..!

### ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం కోట్ల రూఈ%X%పాయలు ఖర్చు పెడుతుందని ధీమా..!

### అదే రీతిలో విద్యార్థులు చదువుకొని తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించిన ఎమ్మెల్యే..!




షాద్ నగర్ ప్రజావినికిడి:
ఆయన కనుచూపు ఎప్పుడు పేద విద్యార్థుల పేద ప్రజల విద్యా వైద్యం పైనే ఎందుకంటే నిరుపేద కుటుంబం నుంచి కష్టపడి అంచలంచలుగా ఎదిగి ఎమ్మెల్యేగా అయ్యాడు ఆయనే షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఎప్పుడు పేద విద్యార్థుల భవిష్యత్తుపై పేద ప్రజల భవిష్యత్తు గురించి ఆలోచించే ఎమ్మెల్యే ఆయననే అని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా చర్చ కొనసాగుతుంది షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 740 మంది పేద విద్యార్థులకు తన సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజనాన్ని అందిస్తూ ఆకలి తీర్చే అన్నదాతల మారాడు అదేవిధంగా బుధవారం నాడు షాద్ నగర్ పరిధిలోని కొందుర్గ్ మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ వసతి గృహాల్లో అకస్మాత్తుగా తనిఖీలు చేసి విద్యార్థులతో కలిసి నేరుగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గురుకులాలతోపాటు సంక్షేమ వసతి గృహాలలో చదువులు కొనసాగించే పేద విద్యార్థుల కోసం వారి భవిష్యత్తు కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని అది వారి భవిష్యత్తు పెట్టుబడి అని అదే రీతిలో విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని వారు భవిష్యత్తు శిఖరాలను అవరోధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి పురుషోత్తం విక్రమ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఛత్రపతి శివాజీ వ్యూహాలు క్రీడల్లో ప్రదర్శించండి

# విజయం వైపు అడుగులు వేయండి..

### -క్రీడా స్ఫూర్తి" జీవిత పాఠాలు నేర్పిస్తుంది.. : నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి"బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

కొందుర్గ్ ప్రజావినికిడి:
ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని, కొందుర్గ్ ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఓపెన్ టూ ఆల్ కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక ఎంఎల్ఏ విర్లపల్లి శంకర్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారుమరియు ఛత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు యాదగిరి ,యాదయ్య, కృష్ణా రెడ్డి, దేపల్లి అశోక్ గౌడ్,పురుషోత్తం రెడ్డి, మోడ్స్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి క్రీడా కారులను ఉద్దేశించి మాట్లాడుతూ మొఘల్ల పైన ఛత్రపతి శివాజీ గెరిల్లా యుద్ధతంత్రాలతో తనదైన వ్యూహాలతో ఎలా విజయం సాదించాడో అలాగే క్రీడల్లో కూడా క్రీడాకారులు ఛత్రపతి శివాజీ నీ అనుసరించాలని



క్రీడా స్ఫూర్తి జీవిత పాఠాలు నేర్పిస్తుంది అని,మానసికంగా శారీకంగాను క్రీడలు మనిషికి ఆరోగ్యాన్ని ఇస్తూ ఒడిదుడుకులను ఎలా అధికమించాలో నేర్పించుందని క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు క్రీడలకు మారుపేరు కొందుర్గ్ మండలమని ఇక్కడ ప్రతి



సంవత్సరం ఛత్రపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభ్యులను కొనియాడారుఛత్రపతి శివజీ మహారాజ్ స్ఫూర్తి తో క్రీడాకారులు,క్రీడలు ప్రదర్శించాలని, క్రీడలతో పాటు బాధ్యతలను దేశభక్తిని అలవర్చుకోనీ విజయం వైపు అడుగులు వేయాలని పేర్కొన్నారు.

## చౌదర్ గూడ నుండి జూకల్ గ్రామానికి

# అక్రమ ఎర్ర మట్టి తరలింపు..

### అక్రమంగా ఎర్ర మట్టి తరలిస్తున్న పట్టించుకోని రెవెన్యూ సిబ్బంది అధికారులు..

### వెంటనే అక్రమ మట్టి మాఫియా పై చర్యలు చేపట్టాలి..

### భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న మట్టి మాఫియా..




**ప్రజావినికిడి,(శంషాబాద్):ఫిబ్రవరి 19,** శంషాబాద్ మండల కేంద్రం చౌదర్ గూడ నుండి జూకల్ గ్రామానికి అక్రమ ఎర్ర మట్టి తరలిస్తున్న రెవెన్యూ సిబ్బంది అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు.మాఫియా ప్రభుత్వ వనరులను గండి కొడుతున్న ఎర్ర మట్టి మాఫియా ఈ తతంగం గత రెండు సంవత్సరాల నుంచి నడుస్తున్న రెవెన్యూ అధికారులకు తెలిసిన మాకేం పోయిందిలే అన్నట్లుగా ఉన్నది ఈ రెవెన్యూ అధికారుల వ్యవహారం దిన పత్రికలలో రాగానే ఏదో హడావిడి చేసినట్టు చేసి వెళ్ళిపోతున్నారు. కానీ ఎర్ర మట్టి మాఫియా పై ఏమైనా చర్యలు తీసుకున్నారా? ఎర్రమట్టి మాఫియాతో రెవెన్యూ అధికారులు చేతులు కలపకపోతే మీరు చర్యలు ఎందుకు తీసుకోలేదు? దిన పత్రికలలో రాగానే రెండు మూడు రోజులు హడావిడి?మళ్లీ ఎర్రమట్టి మాఫియా రెచ్చిపోతున్నారు ఎర్రమట్టి మాఫియా పై ఉక్కు పాదం మోపాలి చౌదర్ గూడ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామ రెవిన్యూ లో సర్వే నంబర్ 220,221 లో సుమారుగా అసైన్డ్ ల్యాండ్ 150 ఎకరాలు పొలం ఉన్నది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం పేదలకు ప్రభుత్వ భూమిని అసైన్డ్ చేసింది భూమి పొందిన రైతులు కొన్ని సంవత్సరాలు వ్యవసాయం చేశారు. ఈ భూములు ఎర్రమట్టితో నిండి ఉన్నాయి మార్కెట్లో ఎర్ర మట్టికి విపరీతమైన డిమాండ్ ఉంది.ఎర్రమట్టిపై కన్నేసిన శంషాబాద్ మండలం జూకల్ గ్రామ నివాసి అసైన్డ్ రైతులకు నాయాననో కో భయాననో కో కాసులు చూపించి వారిని లోబరుచుకొని ఎర్ర మట్టిపై కన్నేసిన జూకల్ గ్రామ నివాసి జెసిబి లతో టిప్పర్లతో పెద్ద ఎత్తున ఎర్రమట్టి తవ్వకాలను ప్రారంభించారు.ఈ తతంగం గత రెండు సంవత్సరాల నుండి ఎర్ర మట్టి తవ్వకాలను తొవ్వారు. ఇంతకుముందు దినపత్రికలలో చౌదర్ గూడ ఎర్రమట్టి మాఫియా పేరుతో కథనాలు ప్రచురితమయ్యాయి. ఆ కథనాలను చూసి రెవిన్యూ అధికారులు హడావిడి చేశారు.కానీ మీరు ఏమైనా చర్యలు తీసుకున్నారా? కొన్ని రోజుల తర్వాత తిరిగి మళ్లీ ఎర్రమట్టి మాఫియా తవ్వకాలను ప్రారంభించారు. దినపత్రికలలో వస్తేనే రెవిన్యూ అధికారులు హడావిడి చేసి వెళ్ళిపోతున్నారు వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.ఎర్ర మట్టి మాఫియా తో రెవెన్యూ అధికారుల కు ఏమైనా వాటా ఉందా చౌదర్ గూడ గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. రెండు సంవత్సరాల నుండి ఎర్ర మట్టిని తరలిస్తున్న జూకల్ గ్రామ నివాసి మీకు తెలియదా? నెలవారి మామూళ్లకు ఆశపడి కక్కుర్తి పడ్డారా? రైతులను మాయమాటలు చెప్పి నయానను భయాననో కాసులు చూపించి కోట్లాది రూపాయలు పడగలెత్తిన ఎర్రమట్టి మాఫీయా పై ఉక్కు పాదం మోపాలే కఠినాది కఠిన చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న జూకల్ గ్రామ నివాసి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి చౌదర్ గూడ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి.

### ముఖ్య మంత్రిని కోరిన టీఎన్జీవోలు..



ప్రజావినికిడి, (నాంపల్లి): తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల పెండింగ్ బిల్లులు రాకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అట్లనే పిఆర్సి,పెండింగ్ డీఏలు,సిపిఎస్ రద్దు, కొత్త జిల్లాలలో అదనపు క్యాడర్స్, ఉద్యోగుల హెల్త్ కార్డ్స్ తదితర అంశాల పట్ల ప్రభుత్వం వెంటనే ఆలోచించి పరిష్కరించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ఎస్.ఏం. హుస్సేనీ ముజీభ్, అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ తదితరులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉండి ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై సుదీర్ఘంగా చర్చ జరుగగా టీఎన్జీవో సంఘం ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి వినతిపత్రం రూపంలో ఇవ్వడమే కాకుండా అంశాలవారీగా మాట్లాడడం జరిగింది. దానికి ప్రతిస్పందనగా గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఉద్యోగుల పెండ్లి ప్రభుత్వంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తప్పకుండా అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని ఎవరు ఆందోళనకు గురి కావడం వొద్దని, ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చెల్లించడానికి ఇప్పుడున్న పరిమితిని పెంచి రాబోయే రెండు మూడు నెలల్లో పెండింగ్ బిల్లులు లేకుండా చేస్తామని అట్లాగే పెండింగ్ డీఏలు గాని నూతన వేతన సవరణ గాని ఉద్యోగుల ఆరోగ్య పథకం గాని కాంట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని రద్దుగాని, గచ్చిబౌలి ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ఇతర అన్ని సమస్యలను రాబోయే బడ్జెట్ సమావేశాల్లో దానికి బడ్జెట్ కేటాయించి ఉద్యోగ సంఘాలతో చర్చించి పరిష్కరిస్తామని తెలియజేయడంపై ఆనందాన్ని కలిగిం చిందని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి తెలియజేశారు.

# పెట్టుబడిదారులకు లాభాలు గ్యారంటీ చేసి,

## పేద మధ్యతరగతి ప్రజలను లూటీ చేయడమే 2025-26 బడ్జెట్...

### కీలుకానీ లక్ష్మణ్..ఉమా మహేష్..




ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కేంద్ర బిజెపి ప్రవేశ పేట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ సిపిఐ. సిపిఎం,మాస్లైన్ పార్టీల ఆధ్వర్యంలోబుధవారం షాపూర్ రైతు బజార్ దగ్గర నిరసన కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూభారీ పెట్టుబడులు,మౌలిక సదుపాయాల విస్తరణ లక్ష్యాలుగా ఉన్న బడ్జెట్‌తో సామాజిక సేవలు సేవలు,పేదలు, నిరుద్యోగ యువత,రైతాంగం, వ్యవసాయ కూలీలకుఈ బడ్జెట్ వల్ల ఒరిగేదేమీ లేదనీ ప్రజలకు వినియోగ సామర్థ్యం,కంపెనీలకు పెట్టుబడి సామర్థ్యం పెరిగే ప్రణాళికలు రచించ బడతాయని ఆశించారు.2016లో నోట్ల రద్దు తర్వాత ఈ రెండు అంశాలూ నానాటికీ బలహీన పడుతున్నయనీ ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజలను ఓటు బ్యాంకుగా పరిగణించి,ఓట్లు రాల్చుకోవడానికి బడ్జెట్‌ను ఉపయోగించుకునేల కనిపిస్తోంది.బీహార్ గురించిన బడ్జెట్ ప్రతిపాదనలే దీనికి ఉదాహరణ.దేశంలో ఉపాధికల్పనకు వెన్నెముక లాంటి చిన్న మధ్యతరహా పరిశ్రమలు.దాదాపు 23 కోట్లమందికి బతుకుదెరువు కల్పిస్తోంది.కానీ ఈ పరిశ్రమలు అనేక, సంస్థాగత లోపాలు,పరిమితులు, బంధనాలతో మగ్గుతున్నాయి. దేశంలో కనీసం మూడోవంతు శ్రామికులకు ఉపాధి కల్పిస్తున్న ఈ పరిశ్రమలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నాయి జీఎస్టీ పేరుతోటి కేంద్రం చిన్న పరిశ్రమలను దివాలా తీయించి చిన్న పరిశ్రమల ఊసే లేకుండా చేసే ప్రయత్నం జరుగుతుంది.దేశంలో 200 మంది శతకోటేశ్వరులపై నాలుగు శాతం సంపదపన్న ప్రవేశపెట్టి కార్పోరేట్ పన్నులు పెంచాలని వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర హామీ కల్పించాలని గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 50 శాతం కేటాయింపులు పెంచాలని ఆరోగ్య, విద్యారంగాలకు జిడిపిలో మూడు శాతం చొప్పున కేటాయించాలని,స్కీం వర్కర్ల గౌరవ వేతనంలో కేంద్ర వాటాను పెంచాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఈ దేవదానం,పి. అంజయ్య,డి. కరుణాకర్, కే శీను ఆర్ స్వాతి,సిపిఐ మండల నాయకులు కే.స్వామి, నరసింహ రెడ్డి,జార్జ్, సుంకిరెడ్డి,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు వి,ప్రవీణ్,జి.వెంకన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం..

### రెండోసారి నిర్వహిస్తున్న కులగనన సర్వే ను సద్వినియోగం చేసుకోవాలి..

### అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి..

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల శ్రీనివాస్ గౌడ్..



ప్రజావినికిడి,(శంషాబాద్):ఫిబ్రవరి 19:ం
పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా తాళ్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, రెండోసారి నిర్వహిస్తున్న కులగనన సర్వే ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇంతకుముందు సర్వేలో పేర్లు రాని వాళ్ళు రాయించలేని వారు మళ్లీ సర్వేలో తమ పేర్లను రాయించుకోవాలని ప్రజా సంక్షేమ పథకాలు కోసం సర్వేలో పాల్గొని సంక్షేమ పథకాలను పొందాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని ఉద్దేశంతోనే ప్రభుత్వం సర్వే చేస్తుందన్నారు.సర్వే ద్వారా నిరుపేదలను గుర్తించి వారందరికీ సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన నిలుస్తుందని సంక్షేమానికి నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వ నిలుస్తుంది అన్నారు.ఇందిరమ్మ ఇల్లు రైతు రుణమాఫీ రైతు సంక్షేమ మహిళకు ఉచిత ఆర్టీసీ బస్సు ఇలా అనేక సంక్షేమ పథకాల అమలు చేసి ప్రజల ఆదరణ పొంది ప్రజా సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు.

## చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధిలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు మేడ్చల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ మల్లారెడ్డి మరియు బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో సాయి నేత నరేష్ గౌడ్ సునీల్ పటేల్ శివ పులి రాజు మహాదేవపురం ప్రసాద్ లక్ష్మణ్ శేఖర ప్రశాంత్ శివారెడ్డి విజయ్ రామారావు కార్తీక్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పగటి కలలుకంటున్న గులాబీ నేత

### మళ్లీ అధికారంలోకి రావడం కల్ల -విమర్శలు గుప్పించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్,ఫిబ్రవరి 19 ప్రజావినికిడి,: మాజీ సీఎం కేసీఆర్ సీజనల్ రాజకీయవేత్త అని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. తిరిగి అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటికలలు కంటున్నారని విమర్శించారు. 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి ఎలా కనిపిస్తుందని ప్రశ్నించారు. మేడిగడ్డ కుంగినప్పుడు, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదా అని నిలదీశారు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదని ఆరోపించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించ లేదన్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే పదేళ్ల తన పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమన దిశలోకి తీసుకెళ్లారో తెలుస్తుందని ధ్వజమెత్తారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదన్నారు.

## బాటసింగారం గ్రామంలో

### చత్రపతిశివాజీ జయంతివేడుకలు



ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్): మండలంబాటసింగారం గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగామోడెపు ప్రవీణ్ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి ఘనంగా బాటసింగారం గ్రామంలో నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ,ప్రజల కోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి మొగల్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన వ్యక్తి ప్రజల సంక్షేమ కోసమే పాటుపడ్డ ఏకైక మహారాజు శివాజీ మహారాజ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యం. రాకేష్,గౌరీ శంకర్. శేఖర్,వెంకటేష్,శివ, నాగరాజ్,కే వెంకటేష్, తదిర్లు పాల్గొన్నారు

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమితులైన సుజాత యాదవ్ కు శుభాకాంక్షలు..

### మేడ్చల్ మల్కాజిగిరి డి.సి.సి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమట్ల 132 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితురాలైన సుజాత యాదవ్ ని పుష్పగుచ్చంను అందించి అభినందనలు తెలిపి మేడ్చల్ మల్కాజిగిరి డి.సి.సి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్.ఈ సందర్భంగా మహిళా సోదరీమణులు అందరూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని గత పది సంవత్సరాలుగా మన రాష్ట్రంని ఒక్క కుటుంబమే పట్టి పీడించిన బీఆర్ ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పినేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,గృహజ్యోతి లాంటి పథకాలే కాకుండా మహిళలకు పెద్దపీట వేసిన మన రాష్ట్రకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అందరూ కూడా మద్దతు చేకూర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించే బాధ్యత వహించాలని కోరారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ఎన్ఎంసి బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ కు ఆహ్వానం..



ప్రజావినికిడి, (కుత్బుల్లపూర్):
రాజీవ్ గృహకల్ప కాలనీ లోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ ను కోరిన ఆలయ కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో పితాని శ్రీనివాస్ రావు , నాగరాజు,రమణ,ధన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

## శెట్టి బలిజ కమ్యూనిటీ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి..

### జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన శెట్టిబలిజ సంక్షేమ సంఘం నాయకులు..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
హైదరాబాదులోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో తెలంగాణ శెట్టిబలిజ సంక్షేమ సంఘం తరపున అధ్యక్షులు గుత్తుల మీరా కుమార్ ఆధ్వర్యంలో కోళ్ల బత్తుల శివ అనే వ్యక్తి పైన కంప్లైంట్ ఇవ్వడం జరిగింది,శెట్టిబలిజ కమ్యూనిటీకి సంబంధించిన మహిళలపైన అసభ్యకరంగా మాట్లాడుతూ శెట్టిబలిజ జాతిని కించపరిచే విధంగా వీడియోలు పోస్ట్ చేయడం జరిగింది, ఇతనిపైన క్రిమినల్ చర్య తీసుకోవాలని కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు,గుత్తులు మీరా కుమార్,ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర రావు,శెట్టిబలిజ, ట్రెజరర్ పిల్లి నాగోపాలకృష్ణ, పెద్దలు,శ్రీ కడలి మృత్యుంజయుడు , వర్కింగ్ ప్రెసిడెంట్, శ్రీ విత్తనాలు భాస్కర్ రావు,వర్కింగ్ ప్రెసిడెంట్,చింతపల్లి వెంకటేశ్వరరావు, ఆర్గనైజ్ సెక్రెటరీ, గుబ్బల లక్ష్మీనారాయణ,శ్రీలం శ్రీనివాసరావు,అలాగే చింతల సంఘం సభ్యులు, రంగారెడ్డి నగర్ శెట్టిబలి సంఘ సభ్యులు, హైదరాబాద్, కొప్పిగుంట శెట్టి బలిజ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టీఎ) మెంబర్ గాతూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి నియామకం....

### శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి..



ప్రజావినికిడి, కుత్బుల్లాపూర్:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టీఎ) మెంబర్ గా , తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి నియమితులైన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం భీమిడి జైపాల్ రెడ్డి కి హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పదవి రావడానికి భీమిడి జైపాల్ రెడ్డి కి సహకరించిన హన్మంతన్నకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ సీతా రామ స్వామి దేవస్థానం చైర్మన్ పేండం లక్ష్మి నారాయణ (నాని), ధర్మకర్తలు భీమిడి సంజీవ రెడ్డి (కొండల్ రెడ్డి), గుడిసెనీ హరికృష్ణ, తూంకుంట జగదీశ్ గౌడ్, అల్వాల్ సొసైటీ మాజీ డైరెక్టర్ మొగుళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాఫర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వజ్జల శేశాంత్(బన్నీ)యూత్ నాయకులు భీమిడి బాల్ రెడ్డి,సందీప్ రెడ్డి, ప్రదీప్, వెంకటేశ్,భాను చందర్,భరత్ పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# శ్రీశైలంలో శివరాత్రి శోభ

## యాగశాల ప్రవేశంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం - భారీగా ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు








శ్రీశైలం,ఫిబ్రవరి19**ప్రజావినికిడి:**
ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు, అర్చకులు, వేద పండితులు యాగశాల ప్రవేశం చేసి ఈ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భారీగా భక్తులు తరలిరానున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. భక్తులకు అదనపు క్యూలైన్ల నిర్మాణం, తాత్కాలిక వసతి, పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఆలయ పరిధిలో స్వాగత తోరణాలను ఏర్పాటు చేయడంతో కొత్త కళను సంతరించుకుంది. బుధవారం రాత్రి 7 గంటలకు బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ ఆలయ ప్రధాన ధ్వజస్తంభంపై ధ్వజపటాన్ని ఆవిష్కరించనున్నారు. ఉత్సవాలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు.. అంటే మొత్తం 11 రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ వేడుకల కోసం ఆలయ యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. శ్రీశైలం ఆలయం రంగురంగుల విద్యుత్ దీపాలతో పెయింటింగ్‌లతో సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సైతం లక్షలాదిగా పాదయాత్ర చేస్తూ నల్లమల కొండలు దాటుకుని శ్రీశైలం తరలివస్తారు. శ్రీశైలం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీరు, వసతి, వైద్యం, శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు.. మినరల్ వాటర్ ఎ÷-లాంట్లు, ప్రసాదం తదితర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేశారు.ముఖ్యంగా శ్రీస్వామివారి దర్శనానికి భక్తులు ఐదురోజుల ముందు నుంచే పాదయాత్రతో శ్రీశైలం తరలివస్తారు. వారికోసం శ్రీశైలానికి 10 కిలోమీటర్ల దూరంలోని కైలాశద్వారం, భీమునికొలను, హటకేశ్వరం మెట్ల మార్గంలో వచ్చే భక్తులు సేద తీరేందుకు భారీ షెడ్లు నిర్మించారు. తాగేందుకు మంచినీటి ట్యాంకర్లను సిద్ధం చేశారు. పాదయాత్రతో వచ్చే భక్తుల కోసం మట్టి రోడ్లను మరమ్మత్తులు చేసి రోడ్డుపొడువున గ్రావల్ పోసి ట్రాక్టర్లతో చదును చేయించారు. పలుసార్లు భక్తులు పాదయాత్రగా నడిచి వచ్చే బైర్లుటి, నాగులుటి వెంకటాపురం కైలాసద్వారం, భీముని కొలనను ఈవో శ్రీనివాసరావు అధికారులతో స్వయంగా వెళ్లి పర్యవేక్షించారు. శ్రీశైలం వచ్చిన భక్తులకు శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు.. అలాగే చంటి బిడ్డ తల్లులకు, వయవృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. అలానే క్యూ లైన్ లో దర్శనానికి వెళ్లే భక్తులకు దేవస్థానం ఈ సంవత్సరం 300 ప వాటర్ బాటిల్ ని కూడా అందజేయనుంది. వాటితో పాటు అల్పాహారం పాలు బిస్కెట్లు అందించనున్నారు. దీంతోపాటు ఈ సంవత్సరం భక్తులకు 24 తేదీ నుంచి 27వ తేదీ వరకు ఉచితంగా లడ్డును ఇవ్వనున్నట్లు యువ శ్రీనివాసరావు తెలిపారు ఉత్సవాలలో రోజుకు కోటి 35 లక్షల లీటర్ల నీటిని భక్తులు కు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. టూరిస్ట్ బస్టాండు, శివదీక్ష శిబిరాలు, ఆలయ ముందు భాగంలో భక్తులు విశ్రాంతి కోసం భారీ షెడ్లు, షామియానలు ఏర్పాటు చేసారు. పలు చోట్ల వైద్య శిబిరాలు, ఆలయ పరిసరాలలో అంబులెన్స్ లు కూడా అందుబాటులో ఉంచుతామని ఆలయ ఈవో శ్రీనివాసరావు అన్నారు. ఇందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం చేపట్టవలసిన పనులపై ఇప్పటికే రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి అనగాని సత్యప్రసాద్ అనిత బీసీ జనార్దన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బృందం పర్యటించి దేవస్థానం జిల్లా అధికారులకు సలహాలు సూచనలు చేశారు. అలానే జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ ఆది రాజ్ సింగ్ రాణా, ఆలయ ఈవో శ్రీనివాసరావు సంయుక్తంగా సమిక్ష సమావేశాలు నిర్వహించారు.

శ్రీశైలంలో నేటినుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండడంతో ఈ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సుమారు 8 లక్షల పైన 11 రోజులపాటు భక్తులు వస్తారని ఈవో శ్రీనివాసరావు అంచనా వేశారు. అందులో భాగంగా ఆర్జిత సేవలు నిలుపుదల చేసి భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనానికి అనుమతిస్తున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. జ్యోతిర్ముడి కలిగిన శివస్వాములకు మాత్రమే రేపటి నుండి మార్చి 23 వరకు ఉచిత స్పర్శదర్శనం కల్పిస్తున్నామని అలానే మలధారణ కలిగిన శివస్వాములకు చంద్రావతీ కల్యాణ మండపం ద్వారా ప్రత్యేక దర్శన క్యూలైన్ ఏర్పాటు చేశామననారు. ముఖ్యంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా క్షేత్ర పరిధిలో పలు చోట్ల 39 ఎకరాలలో వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేశారు. శివరాత్రికి విచ్చేసే భక్తులకు 35 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచడంతోపాటు పలుచోట్ల లడ్డు కౌంటర్లను ఏర్పాటు చేశారు.. పాతాళగంగలో గంగ మెట్ల వద్ద అలానే రాజుల సత్రం వద్ద భక్తుల స్నానానికి షవర్లను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. పార్కింగ్ ప్రదేశాల నుంచి ఆలయానికి వసతి గృహాలకు భక్తులు వెళ్ళడానికి ఇబ్బందులు లేకుండా 10 ఉచిత బస్సులను ఏర్పాటు చేశారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టం చేశామని భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకున్నామని ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

# కులగణనలతో కుల నిర్మూలన,పేదరిక నిర్మూలన జరగదంటున్న పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ...




**ప్రజావినికిడి(ఎల్బీనగర్):**
కులతత్వం, మతతత్వం సమాజానికి హానికరం.
కుల, మతాల ప్రస్తావననేది ఓటు బ్యాంకు రాజకీయమే.కుల, మతాలు ఎప్పుడు, ఎందుకు, ఎలా వచ్చాయో, ఈ ప్రభుత్వాలు చెప్పగలవా?.
కులాంతర వివాహాలను ప్రోత్సహించాలంటారు.
మతాంతర వివాహాలను స్వాగతించాలంటారు.
కులాల కుంపట్లను రాజేసే వాళ్లను శిక్షించాలంటారు.కుల వ్యవస్థను భూస్థాపితం చేయాలంటారు. కులాన్ని ఎవరు ద్వేషించినా వారిని శిక్షించాలంటారు.మరికులగణన ఎందుకోసమో? ఎవరికోసమో?. ఈ ప్రభుత్వాలు చెప్పగలవా?. ఐతే యువతీ, యువకులందరికీ ఉపాధి అవకాశాలు, వనరులు లేదా ఉద్యోగ భద్రతను ఈ కుల, మతాలు చూపించగలవా?.ప్రజలందరూ ఒక కుటుంబంగా జీవించగలిగేలా చేసే సత్తా కుల,మతాలకు ఉందా?. ప్రజలందరూ మానవత్వం, మానవ విలువలు, మానవ సంబంధాలతో జీవించేలా చేసే సత్తా ఈ కుల,మతాలకు ఉందా?.కుల రహిత,మత రహిత సమాజాన్ని కులమతాలు సృష్టించగలవా?.అని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షులు సదానంద రెడ్డి గారు ప్రస్తుత ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాడు.సమాజంలో నిరుద్యోగం, పేదరికం, దారిద్రం, స్వార్థం, మోసం, రాక్షసత్వం, బలాత్కారాలు, బెదిరింపులు,భూ కబ్జాలు, స్కాములు, కల్తీలు లాంటివి రాజ్యమేలుతున్నాయి. వాటిని నిర్మూలించేది పోయి అధికారం కోసం, ఆధిపత్యం కోసం, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం, ఒకరిద్దరి మెప్పుకోసం, కుల మతాలతో ప్రజలను విభజించడమనేది ఓ కుట్రగాను, క్షమించరాని నేరంగాను పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ భావిస్తున్నది.
కావున ప్రజల క్షేమం, సంక్షేమం, శ్రేయస్సును ఆశించి మానవత్వం, మానవ విలువలు, మానవ సంబంధాల సమాజ నిర్మాణం కోసం, ప్రజలందరూ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగేందుకు కావలసింది కులగణన కాదు. సమాజంలోని ప్రజలకు కావలసింది సామరస్యాలు, సఖ్యతలతో ఒక కుటుంబంగా జీవించేందుకు




కావలసిన పరిస్థితులు, ఉపాధి అవకాశాలు, వనరులు,ఉద్యోగ భద్రతలే అని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షులు సదానంద రెడ్డి గారు ప్రజల తరఫున మీడియా ముఖంగా ప్రస్తుత ప్రభుత్వాలకు సూచన చేస్తున్నాడు.

# ఎప్రిల్ 27 బిఆర్ఎస్ భారీ బహిరంగ సభ

## ప్రజా ఉత్సవంగా బిఆర్ఎస్ రజతోత్సవం -ఏడాది పొడవునా కార్యక్రమాల నిర్వహణ: కెటిఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి19**ప్రజావినికిడి:**
భారాస రజతోత్సవం.. ప్రజా ఉత్సవంగా జరపాలని నిర్ణయించినట్టు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఏడాది పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను తిప్పికొడతామని అన్నారు. తెలంగాణ భవన్‌లో అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సమావేశం వివరాలు వెల్లడించారు. 'ప్రజా ఉద్యమాలు, విప్లవ పోరాటాలకు పురిటిగడ్డ తెలంగాణ. తెలంగాణ పోరాటంలో ప్రాణత్యాగాల గురించి సమావేశంలో గుర్తు చేసుకున్నాం. రాబోయే కాలంలో పార్టీ కార్యక్రమాలపై కేసీఆర్ దిశానిర్దేశంచేశారు. అధికారమే పరమావధిగా పనిచేసే ఆలోచన లేదు. తెలంగాణ అస్తిత్వం, ప్రజల ప్రయోజనాలే ముఖ్యం. భారాస రజతోత్సవాలు ఏడాది పాటు




నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించాం. ఉత్సవాల నిర్వహణకు సీనియర్ నేతల ఆధ్వర్యంలో త్వరలో కమిటీలను ఏర్పాటు చేయబోతున్నామని కేటీఆర్ తెలిపారు. ఇదిలావుంటే ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశమైంది. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, సిల్వర్ జూబ్లీ వేడుకలు, పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు. పార్టీ సిల్వర్‌జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏడాది పొడవునా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. అలాగే, పార్టీ కమిటీలు వేయాలని నిర్ణయించిన కేసీఆర్.. కమిటీలకు ఇన్‌చార్జ్‌గా హరీశ్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏప్రిల్ పదో తేదీ నుంచి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని.. ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. అనుబంధ సంఘాల పటిష్టత కోసం సీనియర్ నేతలతో సబ్ కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. అదే నెల 10న పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందని చెప్పారు.

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

### కాళ్లకు సంకెళ్లు..చేతులకు బేడీలు

### వీడియోను విడుదల చ ఏసిన ఎలన్ మస్క్



వాషింగ్టన్,ఫిబ్రవరి19**ప్రజావినికిడి:**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చిన తరవాత భారతీయులను అక్రమ వలసదారులుగా ముద్రవేసి తిరిగి పంపిన దారుణానికి సంబంధించిన వీడియోని వైట్ హౌస్ విడుదల చేసింది. విమానం ఎక్కే ముందు వలసదారులకు సంకెళ్లు వేయడాన్ని వీడియోలో చూడవచ్చు. 41 సెకన్ల వీడియోను ఎక్స్ సిఈఓ ఎలెన్ మస్క్ తన ఖాతాలో షేర్ చేస్తూ.. 'హహా వావ్' అనే వ్యాఖ్య చేశారు. చేతులు, కాళ్ళు కట్టి వలసదారులను బందీలుగా ఉన్నట్లుగా, కఠినంగా తనిఖీ చేస్తున్నట్లు వీడియోలో ఉంది. మానవ హక్కులను పూర్తిగా ఉల్లంఘించే షాకింగ్ దృశ్యాలు బయటకు వచ్చాయి. ట్రంప్ వలసదారులను బహిష్కరించే విధానానికి వ్యతిరేకంగా అనేకచోట్ల నిరసనల జరుగుతున్న నేపథ్యంలో ఈ వీడియోను విడుదల చేశారు. అదే సమయంలో ట్రంప్ ప్రభుత్వం 300 మందికి పైగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించింది. బహిష్కరించబడిన వారిలో ఎక్కువ మంది ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, చైనా వంటి దేశాల నుండి వచ్చారు. వారి మొబైల్ ఫోన్లు, పాస్‌పోర్ట్‌లు జప్తు చేయబడ్డాయి. వారిని పనామాలో నిర్బంధంలో ఉంచారు. నివేదికల ప్రకారం, పనామాను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ ఒత్తిడి వ్యూహంలో భాగంగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించారు. భారతదేశంతో సహా ఆసియా దేశాల నుండి వలస వచ్చిన వారిని అమెరికా బహిష్కరిస్తున్నందున, తాత్కాలిక ఆశ్రయాన్ని సిద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కోస్టారికా మంగళవారం అధికారికంగా ప్రకటించింది. మొదటి దశలో 200 మంది ప్రయాణికులతో కూడిన విమానం బుధవారం దేశంలోని జువాన్ శాంటామారియా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటుంది.

# వనపర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..

### 4వేలకుగా పైగా చనిపోయిన కోళ్లు

### సమాచారం ఇచ్చినా పట్టించుకోని అధికారులు



వనపర్తి,ఫిబ్రవరి19**ప్రజావినికిడి:**జిల్లాలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివకేశవరెడ్డి అనే రైతుకు చెందిన కోళ్ల ఫామ్‌లో 4000 కోళ్లు మృత్యువాతపడ్డాయి. బర్డ్ ఫ్లూ వ్యాధితో ఇంత పెద్ద సంఖ్యలో కోళ్లులో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఎప్పటి లాగే బుధవారం ఉదయం రైతు శివకేశవరెడ్డి కోళ్లఫామ్‌కు వచ్చి చూడగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోయి కనిపించాయి. దీంతో వాటిని గుంతలో పోడ్చేశారు. అయితే నాలు గువేళ్ల కోళ్ల మృతిపై వెటర్నరీ అధికారులకు రైతు సమాచారం ఇచ్చాడు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో రైతు ఆగ్రహం వ్యక్తం చేశాడు. కోళ్లు చనిపోవడంపై రైతు మాట్లాడుతూ.. ఇన్ని కోళ్లు చనిపోవడానికి కారణం ఏంటో చెప్పాలని.. తనకు న్యాయం చేయాలని కోరారు. బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని అనుకుంటున్నానని.. దానిపై అధికారులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రతీసారి తనకు కోళ్లపై లాభం వచ్చేదని.. కానీ ఈసారి మాత్రం పూర్తి నష్టపోయాయనని న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు. కాగా.. 5500 కోళ్ల కెపాసిటీతో నిర్మించిన శివకేశవరెడ్డికి చెందిన కోళ్లఫామ్‌లో నాలుగువేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఈ కోళ్లను ప్రీమియర్ కంపెనీ నుంచి సాకుతున్నాడు రైతు. అయితే నిన్నటి నుంచి కోళ్లు చనిపోవడాన్ని గుర్తించిన శివకేశవ రెడ్డి కంపెనీ యాజ మాన్యానికి ఫోన్‌లో సమాచారం అందించారు. అయితే దీన్ని తేలిగ్గా తీసుకున్న కంపెనీ యాజమన్యం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రైతుకు చెప్పింది. అయితే బర్డ్ ఫ్లూగా అనుమానించిన శివకేశవరెడ్డి నిన్న చనిపోయిన 500 కోళ్లను గొయ్యి తీసి పాతిపెట్టాడు. దాదాపు 4000 కోళ్లు మృత్యువాత పడటంతో వాటిని కూడా గోతి తీసి పాతిపెట్టాడు రైతు. ఇలా వరుసగా కోళ్లు చనిపోవడంపై పశుసంవర్ధక శాఖ అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామంలో పౌల్ట్రీ రైతులు ఆందోళనకు దిగారు.

# అన్ని మతాలను గౌరవించే సంస్కృతి కాంగ్రెస్‌ది

### లింగమతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి పూజలు



సూర్యాపేట,ఫిబ్రవరి19**ప్రజావినికిడి:** దురాజ్ పల్లిలో జరుగుతున్న లింగమంతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం సెక్యూలర్ విధానాన్ని పాటిస్తుందని, అన్ని మతాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. మాది సెక్యూలర్ ప్రభుత్వమని, మాకు అన్ని పండుగలు సమానమేనని అన్నారు. ప్రజలందరికీ సమాన న్యాయం అందించడమే మా ధ్యేయం అని తెలిపారు.బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన ఆయన, ఓట్ల కోసం దేశాన్ని విడగొట్టే పార్టీ బీజేపీ.. వాళ్లకు మా గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. అలాగే, తెలంగాణలో కాంగ్రెస్ పాలన మరింత బలోపేతం అవుతుందని, వచ్చే 20 ఏళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే బీసీనీ సీఎం చేస్తామని చెప్పిన బీజేపీ, ఓ బీసీ నేత పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా అతన్ని పక్కన పెట్టిందని చెప్పుకొచ్చారు. వాళ్ల నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని కోమటిరెడ్డి విమర్శించారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు, ఇప్పుడు వాస్తవాన్ని అర్థం చేసుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి రాకతో దురాజ్ పల్లి లింగమంతుల జాతర వైభవంగా సాగుతోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# రక్తదానం చేసి అభిమానాన్ని చాటుకున్న మణిశర్మ

ఐ అండ్ బ్లడ్ బ్యాంక్‌ను అభిమానుల దానంతోనే ఈ బృహుత్ కార్యాన్ని నిర్వహిస్తున్నానని చిరంజీవి చెబుతుంటారు. విశేషం ఏమంటే... సాధారణ ప్రజలు, చిరంజీవి అభిమానులే కాదు... సినిమా రంగానికి చెందిన ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు సైతం చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌కు రక్తదానం చేస్తుంటారు. కొంతమంది తమ జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి రక్తదానం చేసిన సంఘటనలూ ఉన్నాయి. తాజాగా ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ రక్తదానం చేసి చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇలా మణిశర్మ రక్తదానం చేయటం ఇది రెండోసారి. ఈ సందర్భంగా మణిశర్మ మాట్లాడుతూ "ఎప్పటి నుంచో రక్త దానం చేయాలని అనుకుంటున్నాను. నేను నా సంగీతాన్ని చిరంజీవిగారి సినిమాలకు అందించటం ద్వారా అభిమానాన్ని చాటుకున్నాను. ఇప్పుడు రక్తదానం చేయటం అనేది సంతోషంగా ఉంది. ఇది నా వంతు కర్తవ్యంగా భావిస్తున్నాను. లక్షలాది మంది ఇందులో భాగమయ్యారు. అందులో నేను ఒక బొట్టులాగా భావిస్తున్నాను. ఇలాంటి మంచి కార్యక్రమంలో అందరూ భాగం కావాలి" అన్నారు.

# ప్రభాస్ స్పీరిట్ ప్రాజెక్టులో డైరెక్టర్ వంగా కండీషన్స్





అగ్ర కథానాయకుడు ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న భారీ బడ్జెట్ చిత్రం 'స్పిరిట్'. దాదాపు రూ. 300 కోట్లకు పైగా బడ్జెట్‌తో రానున్న ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రం ఈ ఏడాది సమ్మర్‌లో సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా కోసం దర్శకుడు సందీప్ వంగా నటినటులందరికి కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే రాజమౌళి ఎస్ఎస్ఎంబీ ప్రాజెక్ట్ కోసం చిత్రబృందానికి కండిషన్స్ పెట్టిన విషయం తెలిసిందే. రాజమౌళి సినిమా కంప్లీట్ అయ్యేంతవరకు మూవీకి సంబంధించిన ఎటువంటి అప్‌డేట్‌లను బయటపెట్టడానికి వీల్లేదంటూ బాండ్ కూడా రాయించుకున్నాడు రాజమౌళి. అయితే ఇదే పనిని ఇప్పుడు సందీప్ కూడా చేయబోతున్నట్లు తెలుస్తుంది. ప్రభాస్‌తో తెరకెక్కించబోతున్న సినిమాకి సందీప్ కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే సినిమాలో నటించే నటినటులతో పాటు హీరో హీరోయిన్లకి కూడా ఎటువంటి అప్‌డేట్స్ బయటపెట్టవద్దని బాండ్ రాసుకోబోతున్నట్లు తెలుస్తుంది. అలాగే ఈ సినిమాలో ప్రభాస్ లుక్‌కి సంబంధించి కూడా సందీప్ కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. మూవీలో ప్రభాస్ లుక్ కీలకం అని.. ఒకవేళ సినిమా షూటింగ్ మధ్యలో లుక్ మార్చుకున్న సినిమాకి ఎఫెక్ట్ పడుతుందని అందుకనే ఏది మార్చకుండా సినిమా అయ్యేవరకు ప్రభాస్ అలానే ఉండలాని సందీప్ ఆలోచిస్తున్నట్లు సమాచారం.

# గ్లామర్ పెంచేసిన వర్షబొల్లమ్మ

చైల్డ్ ఆర్టిస్ట్ గా వెండి తెరకు పరిచయమైంది అందాల భామ వర్ష బొల్లమ్మ. ఆతర్వాత పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసింది. విజయ్ సేతుపతి హీరోగా నటించిన 96సినిమాలో స్టూడెంట్ గా కనిపించింది. అలాగే దళపతి విజయ్ నటించిన విజిల్ లోనూ ఆకట్టుకుంది. దళపతి విజయ్ విజిల్ సినిమాలో పుట్ బాల్ ప్లేయర్ గా కనిపించింది వర్ష. ఇక హీరోయిన్ గా మారిన తర్వాత ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన మిడిల్ క్లాస్ మెలోడీస్ తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమాలో తన క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో ప్రేక్షకులను తన నటనతో ప్రేక్షకుల చూపును తనవైపు తిప్పుకుంది అందాల ముద్దుగుమ్మ వర్ష బొల్లమ్మ. పక్కింటి అమ్మాయిలా కనిపించే రూపంతో ఆకట్టుకుంటూ కుర్రకారును ఫిదా చేస్తోంది బ్యూటీ.. తెలుగులో రీసెంట్ గా ఊరుపేరు భైరవకోన అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ మధ్య గ్లామర్ మీద కూడా ఫోకస్ పెడుతూ అప్పుడప్పుడు ఫొటోస్ తో ఆకట్టుకుంటుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ థన్ ఆ బ్యూటీఫుల్ ఫోటోలను అభిమానులతో పంచుకుంటుంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తెలుగు, తమిళ్ భాషల్లో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది. గ్లామరస్ ఫోటోలతో కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ వయ్యారి భామ.





# రాజమౌళికి లవ్ ట్రాక్..

## అది నిజమేనా.. ఏఐ సృష్టా..?

టాలీవుడ్ అగ్ర దర్శకుడు రాజమౌళి సినిమాల్ని డైరెక్ట్ చేయడమే కాదు.. ఆయన తీసే సినిమాల్లో అప్పుడప్పుడు ఏదో ఒక మూలన అతిథి పాత్రలో మెరుస్తుంటారు. సై', 'మజ్ను', 'బాహుబలి', 'కల్కి 2898 ఏడీ' వంటి చిత్రాల్లో ఆయన కనిపించిన సంగతి తెలిసిందే. సినిమాల్లోనూ కాదు గతంలో ఓ సీరియల్‌లోనూ ఆయన నటించారు. దీనికి సంబంధించిన రేర్ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. అందులో ఆయనకో లవ్ ట్రాక్ ఉంది. అది ఎవరితో అనుకుంటున్నారా? ఇప్పటి పాపులర్, హాట్ యాంకర్ రష్మీ గౌతమ్‌తో. వీరిద్దరికీ లవ్ స్టోరీ ఏంటి అనుకుంటున్నారా? అయితే ఈ స్టోరీ చదివేయండి.. ఇప్పుడు స్టార్ యాంకర్‌గా, నటిగా కొనసాగుతున్న రష్మీ కెరీర్ బిగినింగ్‌లో టీవీ సీరియల్స్ కోసం వర్క్ చేసింది. ఆమె ప్రధాన పాత్ర పోషించిన సీరియల్ 'యువ'. అప్పట్లో ట్రెండ్ సృష్టించిన ఈ సీరియల్‌లో రాజమౌళి గెస్ట్ రోల్‌లో కనిపించారు. ఇందులో రాజమౌళి రష్మీపై ఒక సరదా లవ్ ట్రాక్ ఉంటుంది. 'ఐ లవ్ యూ' అంటూ ఆమె తన మనసులోని మాట చెబుతుంది. అందులో రష్మి రేడియో జాకీగా పని చేస్తుంది. రాజమౌళి రేడియో వ్యూవర్‌గా రోజు గంటలపాటు మాట్లాడటంతో లవ్ పుట్టికొస్తుంది. అది ఎంత వరకూ వెళ్లింది అనేది ట్రాక్. దీనికి సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు వండర్‌గా ఫీల్ అవుతున్నారు. వీరిద్దరూ ఎప్పుడు నటించారు? ఇదెప్పుడు జరిగిందంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరికొందరేమో ఇది నిజం కాదని.. ఏఐ జనరేటెడ్ వీడియో అని కామెంట్స్ చేస్తున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించిన రాజమౌళి 'శాంతి నివాసం' అనే సీరియల్‌తో దర్శకుడిగా మారారు. తదుపరి ఆయన స్టూడెంట్ నం.1'తో వెండితెరకు దర్శకుడిగా పరిచయమయ్యారు. అక్కడి నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ జక్కన్న సాధించిన ఘనత అందరికీ తెలిసిందే! ప్రస్తుతం ఆయన మహేశ్‌బాబు ప్రాజెక్ట్ కోసం వర్క్ చేస్తున్నారు.



# ఐపీఎస్,ఐఎఎస్‌లు పాసవ్వొచ్చు..

## కానీ అమ్మాయిలు సినిమాలకు రావడం కష్టం

సినిమా ఇండ్రస్ట్రీలోకి అమ్మాయిలు రావడంపై ఆసక్తికర విషయాలను పంచుకుంటి నటి ధన్య బాలకృష్ణన్. ఆమె కీలక పాత్రలో వస్తున్న తాజా చిత్రం బాపు ఏ ఫాదర్స్ సూసైడ్ స్టోరీ.. అనేది ఉపశీర్షిక. సీనియర్ నటులు బ్రహ్మాజీ, ఆమని, బలగం సుధాకర్ రెడ్డి ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ సినిమాకు దయా దర్శకత్వం వహిస్తుండగా.. అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకృష్ణ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ వేడుకలో ధన్య మాట్లాడుతూ.. బాపు అనే సినిమా నా కెరియర్‌లో నేను ఎప్పుడూ నా లైఫ్‌లో మర్చిపోని ఒక ప్రాజెక్ట్ ఇది. ఎందు కంటే ఎందుకంటే ఫస్ట్ టైం నా బాపు నాకు ఫోన్ చేసి చాలా గర్వంగా ఉందని చెప్పాడు ఈ సినిమా చేసినందుకు. సిటీ అనేది ఒక శరీరం అయితే పల్లెటూరు అనేది దాని ఆత్మ. అందుకు పల్లెటూరు మీద వచ్చే సినిమాలలో ఒక ఆత్మ దాగి ఉంటుంది. అందుకే మా నాన్న చెబుతుండేవాడు. ఎప్పటికి ఒక పల్లెటూరు కథ చేయమని.. ఇన్ని రోజులకు ఆ కల నేరవేరింది. ముందుగా నేను నటి అవుదాం అనుకుంటున్నాను అని చెప్పినప్పుడు మా నాన్న ఒకే చెప్పినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. సినిమా ఇండస్ట్రీలోకి అమ్మాయిలను పంపించడం అనేది చాలా పెద్ద విషయం. ఇండియాలో అయితే చెప్పాల్సిన పనిలేదు. మేము పాస్ అవ్వొచ్చు కానీ.. అమ్మ నాన్నల్ని ఒప్పించడం వాళ్ళ చుట్టాలు ఉన్న వాళ్ళని ఒప్పించడం అనేది చాలాకష్టం. అలాంటి పరిస్థితుల్లో నాన్న నన్ను నమ్మాడు. నేను ఇండ్రస్ట్రీకి వెళ్లిన అనంతరం కూడా ఎప్పుడు అక్కడ ఎలా ఉంది పరిస్థితి అని అడుగలేదు. అలాంటి ఫ్యామిలీకి అలాంటి నాన్నకి పుట్టినందుకు నేను చాలా గర్వపడుతున్నాను అంటూ ధన్య చెప్పుకోచ్చింది.

# ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా తొలి సంచికపై అల్లు అర్జున్ ముఖచిత్రం




టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు అరుదైన గౌరవం లభించింది. ప్రఖ్యాత హాలీవుడ్ సినిమా వార్తల మ్యాగజైన్ 'ది హాలీవుడ్ రిపోర్టర్' ఇప్పుడు ది 'హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' పేరిట భారత్ లోనూ అలరించనుంది. భారత్ లో ఈ మ్యాగజైన్ తొలి సంచికను అల్లు అర్జున్ ముఖచిత్రంతో తీసుకువస్తుండడం విశేషం. అల్లు అర్జున్: ది రూల్ పేరిట కవర్ పేజీ కథనం కూడా రూపొందించారు. అల్లు అర్జున్ హీరోగా తెలుగులో తీసిన పుష్ప-2 చిత్రం హిందీ సినిమా చరిత్రను తిరగరాసిందని ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా పేర్కొంది. అల్లు అర్జున్ ను స్టార్ ఆఫ్ ఇండియా అని అభివర్ణించింది.కాగా, అల్లు అర్జున్-సుకుమార్ కాంబినేషన్ లో వచ్చిన పుష్ప-2: ది రూల్ చిత్రం వరల్డ్ వైడ్ రూ.1,871 కోట్లు వసూలు చేసి భారతీయ సినీ చరిత్రలో సరికొత్త రికార్డు నమోదు చేసింది

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613